

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం, 01 జూన్ 2025
పేజీలు 08

# ప్రతి పెన్షన్ దారుడికి
# ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ

## - మంత్రి పయ్యావుల కేశవ్ - కలెక్టర్ వినోద్ కుమార్.వి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం గోట్కూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తారీకుగానీ, అది ఆదివారం అయితే అంతకు ముందు రోజు పేదల సేవలో పేరుతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఒకవైపు ప్రభుత్వాన్ని నడపడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ఏ రోజుకారోజు సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నా కూడా మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేసే ప్రక్రియలో ముందుకు సాగుతోందన్నారు. రాబోయే కాలంలో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టే లోపలే రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ, ఈ సీజన్ స్కూల్ ఓపెన్ అయ్యి చదువుతున్నటువంటి పిల్లలకి ఇవ్వాల్సిన తల్లికి

మిగతా 2లో

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో "పాడు" పనులు

- పర్యవేక్షణ గాలికి వదిలేసిన అధికార యంత్రాంగం
- ఏకంగా ఆసుపత్రి ప్రాంగణంలోని పార్క్ లో ముద్దులాటలో మునిగిన ప్రేమ జంట
- చోద్యం చూస్తున్న సెక్యూరిటీ
- చీకటి పడితే మరింత దారుణాలు
- కార్యాలయం వదలని ఆర్ఎంవోలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రేమ జంటలకు ముద్దులాడేందుకు, సయ్యాటలాడేందుకు కేంద్రంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వెనుక వైపు ఉన్న పార్క్ లో శనివారం ఉదయం ఓ ప్రేమ జంట ఏకంగా ముద్దులాడుతూ, సయ్యాటలాడుతూ కనిపించింది. ఏకంగా ఆ ప్రేమికుల జంట లో ప్రియుడు ప్రియురాలి ఒడిలో కితకితలు పెడుతుంటే ప్రియురాలు ప్రియుడి

మిగతా 2లో

# అయ్యారే.. అయ్యవార్లు..

- తెలివి మీరిన 84 మంది ఉపాధ్యాయులు
- 8 ఏళ్ల సీలింగ్ పాయింట్లకు తిలోదకాలు ఇచ్చి అధిక పాయింట్లు వేసుకున్న ఘనులు..
- ఎంఈఓ లకు తెలియకుండానే జరిగిందా..?
- డీఈఓ కార్యాలయ సిబ్బంది ఏం చేస్తున్నట్లు..?
- బదిలీల పర్వంలో మరిన్ని లొసుగులు.. త్వరలో..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎప్పుడు ఓ ప్రహసనమే. వేలాదిమంది ఉపాధ్యాయుల బదిలీల విషయంలో సహజంగానే తప్పిదాలు దొర్లుతూ వస్తున్నాయి. అయితే ప్రభుత్వం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని 2025 సంవత్సరంలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను మొత్తం ఆన్లైన్ చేసినప్పటికీ.. కొందరు గురువింద గింజల్లాంటి గురువులు తమ వక్రబుద్ధిని చూపడం మాత్రం మానలేదు. ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలు పనిచేసిన 8 సంవత్సరాలకు మాత్రమే సీలింగ్ పాయింట్స్ ను విధించింది. అంటే ఆ లెక్కన ఏడాదికి మూడు చొప్పున గరిష్టంగా 8 సంవత్సరాలకు 24 పాయింట్లకు మించి ఏ ఒక్కరికి ఉండకూడదు. అయితే ఈ 84 మంది జాబితాలో మాత్రం అందరూ 24 పాయింట్లకు పైబడే ఉన్నారు. మరి ఎక్కడ జరిగింది ఈ తప్పిదం..? ఎంఈఓ లకు తెలియకుండానే జరిగిందా..?

మిగతా 2లో




## పోలీసు ఉద్యోగం వరం లాంటిది..

08 పేజీలో



## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ

05 పేజీలో



# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

## - డియంహెచ్ఓ డా.ఈబి దేవి




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి కూడలి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకువాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు.పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అన్నారు. పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారన్నారు. 15 నుంచి 24 సంవత్సరముల వయసు పిల్లలలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్ ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. ఇలా యువత మారకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు

మిగతా 2లో

# నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ వ్యక్తి వీరంగం

## – ఏకంగా వైద్య సిబ్బంది సెక్యూరిటీ సిబ్బందిపై దాడి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం సాయంత్రం ఓ వ్యక్తి వీరంగం సృష్టించాడు. నగరంలోని సప్తగిరి సర్కిల్ జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి తాను కార్యకర్త అని తనకు వైద్యం అందించేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ అక్కడ ఉన్న వైద్యం కోసం వచ్చిన రోగులను వీడియోలు ఫోటోలను తీస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో అతనిని అడ్డుకున్న వైద్య సిబ్బంది సెక్యూరిటీ సిబ్బందిపై ఒక్కసారిగా అతను నానా దురషలాడుతూ ఇష్టానుసారంగా వ్యవహరించాడు. ఏకంగా వారిపై దాడికి పాల్పడ్డాడు. అతనిని ఎంత అడ్డుకున్న వినకుండా వారిపై దాడికి తెగబడ్డాడు. సెక్యూరిటీ సిబ్బంది అతనిని వరించే ప్రయత్నం చేసిన వినకుండా తననే అడ్డుకుంటారా అంటూ వారిపై విరుచుకుపడ్డాడు. ఇటీవల కాలంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రాత్రి సమయాలలో తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ గంజాయి మద్యం మత్తులో వచ్చినవారు ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని అక్కడి వైద్య సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేశారు. వీరికి తోడు సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన ఉన్నతాధికారులు సైతం అక్కడికి రాకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.

# ముగిసిన విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: యువతలో దేశభక్తి, సేవా భావన పెంపొందించేందుకు అనంతపురం నగరంలోని వడియంపేట వద్ద ఉన్న కేశవరెడ్డి స్కూల్‌లో రాష్ట్ర స్థాయి బజరంగ్ దళ్ శిక్షణ తరగతులు ఏడు రోజుల పాటు నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరం విశ్వహిందూ పరిషత్ అనంతపురము జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బజరంగ్ దళ్ కన్వీనర్ నీరజ్ దొనేరియా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ "దేశంలోని ప్రతి రాష్ట్రంలో మే నెలలో బజరంగ్ దళ్ శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉంది అన్నారు.. ఈ శిక్షణ తరగతుల్లో విశ్వహిందూ పరిషత్ రెండు రాష్ట్రాల కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ , బజరంగ్దళ్ రెండు రాష్ట్రాల కన్వీనర్ వీర కుమార్ స్వామి, బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, బజరంగ్దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి, అనంతపురము జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, , జిల్లా కన్వీనర్ సురేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి రమణబాబు, కిషోర్, జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం సోమశేఖర్ పాల్గొన్నారు

# వ్యాపారస్తులకు తోడ్పాటు అందించండి

## – రైల్వే డీఆర్ఎంకు వ్యాపారస్తులు వినతి



పామిడి, మేజర్ న్యూస్: పామిడి పట్టణం వస్త్ర వ్యాపారంతో నిత్యం రాకపోకలు సాగిస్తుం టారని, వ్యాపారస్తులకు అనుకూలంగా గార్లదిన్నె మండలంలోని కల్లూరు రైల్వే జంక్షన్లో ముంబాయి, కుర్లా, విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపి తోడ్పాటునందించా లని వ్యాపారస్తులు రైల్వే డీఆర్ఎం చంద్రశేఖర్గుప్తాను వేడుకున్నారు. కల్లూరు రైల్వే జంక్షన్ పరిశీలనకు శనివారం రావడంతో విషయం తెలుసుకున్న వ్యాపారసులు ఆయనకు వినతిపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. గతంలో ఈ రైళ్లు ఐదు నిమిషాలు పాటు రైల్వే జంక్షన్లో ఆగేవన్నారు. ప్రస్తుతం ముంబాయి, విజ యవాడకు వెళ్లే వ్యాపారస్తులు, ప్రయాణికులు అనంతపురం, గుత్తి, డోన్కు వెళ్లి రైళ్లు ఎక్కుతున్నారన్నారు. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేందుకు కల్లూరు జంక్షన్లో ఐదు నిమిషాలు ఈ రైళ్లను నిలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు ఎంపీటీసీ మాజీ సభ్యులు బీకే రహీం, జాకీర్ హుస్సేన్, ఎంసీ షఫీ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ కార్యాలయంలో బదిలీల సందడి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి వారి ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ ఎంపీడీవోలకు, గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులకు బదిలీలకు సంబంధించి ఐదు సంవత్సరాలు పూర్తి కాబడిన వారికి, అర్జీలు సమర్పించుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ పూర్తి చేసిన వివరాలు అన్నీ కూడా కలెక్టర్ కి తదుపరి ఉత్తర్వులు ఇవ్వడానికి సమర్పించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు డిప్యూటీ ఎంపీడీవోలకి, 6 మంది గ్రేడ్ 1 కార్యదర్శిలు, 11 మంది గ్రేడ్ 3 కార్యదర్శిలు, 30 మంది గ్రేడ్ 4 కార్యదర్శిలకి కౌన్సిలింగ్ నిర్వహించారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో "పాడు" పనులు

మొదటి పేజీ తరువాయి

తలను నిమురుతూ ముద్దులాడుకుంటున్న సంఘటన శనివారం దర్శనమిచ్చినది. కనీసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పట్టపగలు ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండడం ప సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పర్యవేక్షణను గాలికి వదిలేసి తమ కార్యాలయం దాటకుండా విధులు నిర్వహిస్తున్నారు అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా తమ కార్యాలయాలను అందంగా తీర్చిదిద్దుకోవడం వాటిలో అత్యాధునికమైన సౌకర్యాలను కల్పించుకోవడంలో వారు అత్యంత బిజీ గా ఉన్నారని, ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న ఏ వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదని ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేశారు.

ప్రతినెల సెక్యూరిటీ సిబ్బందికి 25 లక్షల మేర చెల్లిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న జరిగిన దొంగతనాలను నివారించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారు. ఇక పట్ట పగలు మిట్ట మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని పార్కులో ఓ ప్రేమికుల జంట ఇలా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న వారు ఏమీ పట్టించుకోని దౌర్భాగ్యమైన పరిస్థితిలో ఉన్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కీలకమైన అధికారి కార్యాలయం నుంచే లక్షలు విలువ చేసే టీవీ ఎత్తుకెళ్తేనే పట్టించుకోని వారు ఇలాంటి చిన్నాచితక వ్యవహారంలో తల దూర్చుతారా అంటూ విమర్శిస్తున్నారు. ప్రతినెల వారికి చెల్లించే డబ్బులు సుతాగా వేస్ట్ అంటూ విమర్శిస్తున్నారు.

పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసి తమ కార్యాలయాలను వదిలి రాని అధికార యంత్రాంగం ఉన్నంత వరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితిని చవిచూడాల్సిందేనని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పాడు పనులు చేస్తున్న వాటి నిందను వెనక ఉన్న హోటళ్ల వారిపై వేస్తూ తమ మానసిక ఆనందాన్ని పొందుతూ తమ తప్పులను కప్పిపుచ్చుకొని ఇతరులపై వాటిని నెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు తమ మొద్దు నిద్రను వీడి ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితులను అడ్డుకోవాలని కోరుతున్నారు.

# ప్రతి పెన్షన్ దారుడికి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి



వందనం పథకం డబ్బు కూడా వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంత భారమైన కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు నడుపుతున్నామన్నారు. చంద్రబాబు నాయుడు సుదీర్ఘ పాలనా అనుభవం కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రభుత్వాన్ని ఇవాళ ముందుకు నడిపించగలుగుతు న్నామన్నా రు. ఏది ఏమైనా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ జిల్లాలో 2,77,834 మంది పింఛన్ దారులకు 124 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు అయినందున ఒక రోజు ముందుగానే పింఛన్ లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సజావుగా పింఛన్ల పంపిణీ చేపడుతున్నామ న్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ కుల్లాయిస్వామి, పాల్గొన్నారు.

# అయ్యారే.. అయ్యవార్లు..

మొదటి పేజీ తరువాయి

ల డీఈఓ కార్యాలయ వర్గాలు ఏం చేస్తున్నట్టు..? మరి ఈ ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు. 3872 మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేసుకుంటే వీరు మాత్రం ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి, ఏ విధంగా 24 పాయిం ట్లు పైబడి సీనియారిటీ పొందుతారు..? ఏం వీరిని అడిగేవారు లేరా..? లేక ఎవరు ఏం చేస్తారు లే అన్న బరితెగింప.. లేక మిగిలిన ఉపాధ్యాయులు చోద్యం చూస్తారన్న ఉదాసీనత.. కాలం మారింది గురువులు.. అక్రమ మార్గంలో సక్రమ బదిలీలు జరగవన్న విషయం గుర్తుతెరకకపోతే.. మీ గురువింద గింజ గుట్టు ఈ విధంగానే బయట పడుతుంది. ఇప్పటికైనా డీఈఓ కార్యాలయ వర్గాలు ఈ జాబి తాలోని ఉపాధ్యాయుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తుందా..? చూసి చూడనట్టు వదిలేసిన ఎంఈఓలను అదే ధోరణితో వదిలేస్తుం దా.. లేక శాఖాపరమైన చర్యలు తీసుకుంటుందా..? చదువుల తల్లి సరస్వతి దేవి మరో పేరైన శారద పాఠశాలలో జరుగుతున్న బదిలీల పర్వంలో ఇంకా ఎన్ని పొరపచ్చలు బయటపడతాయో..!! వెయిట్ అండ్ సి.

# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

మొదటి పేజీ తరువాయి

అగమ్య గోచరం కానున్నది అన్నారు.

సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్‌కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు, జీర్ణాశయ జననేంద్రియ అవయవ క్యాన్సర్‌కు కారణమవుతున్నాయి అని పేర్కొన్నారు. బహిరంగ ధూమపానము చేసిన ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరిమానా రూ:200 విధించడం జరుగుతుందని, పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగరాజు, గంగాధర్, యన్ హెచ్ యం సిబ్బంది కిషోర్ కుమార్ , ఫణి జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు , ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు, ప్రేమ్, కిషోర్, మౌనిక పాల్గొన్నారు.

# ప్రస్తుతం బదిలీలు ప్రమోషన్ల కోసం తీసుకున్న మెడికల్ సర్టిఫికెట్లను పునః పరిశీలించాలి..

## – యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బదిలీల కోసం ప్రస్తుతం తీసుకున్న మెడికల్ సర్టిఫికెట్లను పునః పరిశీలించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. శనివారం డీఈవో ప్రసాద్ బాబు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రస్తుత బదిలీల ప్రమోషన్ల కోసం తీసుకున్న మెడికల్ సర్టిఫికెట్లను పునః పరిశీలించాలని అవసరమైతే స్టేట్ మెడికల్ బోర్డు కు పంపి అర్హులకు న్యాయం చేయాలని, ఎవరైనా వాటిని దుర్వినియోగ పరిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2021 బదిలీల నుండి 2023 బదిలీల వరకు ప్రిఫరెన్షియల్, స్పౌజ్ వాడుకున్న ఉపాధ్యాయుల జాబితాలు ప్రకటించాలని, ప్రస్తుతం విడుదల చేసిన సీనియారిటీ జాబితాలలో సమాన పాయింట్లు వచ్చిన వారిని డేట్ అఫ్ బర్త్ ప్రాతిపదికన తీసుకొని సిరియార్టీ లు పొందుపరచడం జరిగినదని, కానీ ఇటీవల ఎఫ్ఏ క్యూ లో ఇచ్చిన క్లారిఫికేషన్ కు అనుగుణంగా డేట్ ఆఫ్ బర్త్ కు బదులు డీఎస్సీ ర్యాంక్ ప్రాతిపదికన తీసుకొని సీనియారిటీ జాబితాను సరి చేయవలసిందిగా కోరుతున్నామని, ఈ రిజర్వేషన్స్ కు సంబంధించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని అలాగే అసంబద్ధంగా జాబితాలను పొందుపరిచిన వారిపై, దుర్వినియోగపరిచిన వారిపై శాఖా పరమైన చర్యలు, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు ప్రధాన కార్యదర్శి లింగమయ్య జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర కోటేశ్వరప్ప నాయకులు ఆదిశేషయ్య శ్రీనివాసులు కప్పల రామ్మూర్తి శివ ప్రసాద్ ధనుంజయపాల్గొన్నారు.

## రాకెట్లలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉండాలని, లేదంటే క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రకాశవంతమైన ఉత్పత్తులు – చీకటి ఉద్దేశాలు ఆకర్షణను బయట పెట్టడం అనే నినాదంతో ఈ ఏడాది పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పావని తెలిపారు. ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించాలన్నదే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. బీడీ, సిగరెట్, గుట్కా, ఖైనీ లాంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం శారీరకంగా, మానసికంగా ఎన్నో అనర్థాలకు దారి దారితీస్తుందని, ప్రజలు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డాక్టర్ పావని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర్ల శంకర్, గ్రామ సర్పంచ్ మౌనిక యువకులు గ్రామ, ప్రజలు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు భాగస్వాములై కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు, దామోదర్, ప్రభాకర్, నాగరాజు, దబ్బరు సోము గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జూన్ ఒకటోవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే మే 31వ తేదీ శనివారం బెలుగుప్ప మండల వ్యాప్తంగా మరియు పల్లెల్లో పెన్షన్ పంపిణీ వాతావరణం కనపడింది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది మండల వ్యాప్తంగా 5,629 పెన్షన్లకు గాను 5141 పంపిణీ చేయడం జరిగిందని 91.33శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. బెలుగుప్ప గ్రామంలో మంజునాథ దేవస్థానం కాలనీలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్రప్ప పెన్షన్ దారులు ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది.



## ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం

**విడపనకల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పిహెచ్సి కేంద్రం నందు వైద్యులు మస్రాద్ జహ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ పొగకు వాడడం వలన ఎన్నో నష్టాలు కలుగుతాయని ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపిసాయని, ధూమపానానికి దూరంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మునెమ్మ, ఫార్మసి ఆఫీసర్ సరళ, స్టాఫ్ నర్స్ తులసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ నూర్ భాషా, హెల్త్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, ఆశా కార్యకర్తలు, ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బొలెరో వాహనం ఢీకొని ఎద్దు మృతి

**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శనివారం ఉదయం భారత్ పెట్రోల్ బంకు వద్ద బొలెరో వాహనం ఎద్దుల బండి ఢీకొని ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాలు మేరకు సుంకన్న అనే రైతు ఎద్దుల బండిలో పొలంకు వెళుచుండగా బళ్లారి వైపుకు వెళుతున్న బొలెరో వాహనం ఎద్దుల బండి ఢీకొనడంతో ఒక ఎద్దు మృతి చెందగా మరొక ఎద్దు కు రైతు సుంకన్నకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనపై విడపనకల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పేదింటి మహిళలకు ఇదొక గొప్ప వరం, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మూడు నెలల ఈ శిక్షణ కేంద్రంలో కనీసం 80 రోజులు హాజరు అయి సర్టిఫికెట్ తో పాటు పదివేల రూపాయల విలువగల ఉచిత కుట్టు మిషన్ ను కూడా ప్రభుత్వం అందిస్తుంది. ప్రతి నియోజకవర్గానికి 500 మంది పేద మహిళలకు ఈ శిక్షణ ద్వారా లబ్ధి పొందడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ అంటే మహిళా సంక్షేమం గురించి ముందు ఆలోచిస్తుంది, గతంలో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం అయితే నేమి ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాలలో మొదటి పథకం మహాశక్తి ద్వారా మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తుందని, అలాగే జూన్ 12 నుంచి తల్లికి వందనం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 33వ వార్డు బెంచు కొట్టాల పరిధిలో లబ్ధిదారులకు పింఛన్ ను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరై పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్ పంపిణీ చేయాలని నిర్ణయించిందని, గుంతకల్లు నియోజకవర్గంలోని 35,880మంది లబ్ధిదారులకు రూ.16,12,64,500లు ప్రతి నెలా అందుతున్నాయి. రాష్ట్రంలో ఒకటో తారీకు వచ్చిందంటే ఒక పండగ వాతావరణం నెలకొంటుంది 2014లోనూ 200 రూపాయలు నుంచి 2000 కు పెంచింది మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. గత ప్రభుత్వంలో లాగా ఐదు సంవత్సరాలకు రూ.1000లు కాకుండా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 3000 నుంచి 4 వేల రూపాయలు పెంచడం జరిగింది. అది ప్రజల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. వితంతువులు, వృద్ధులకు 4000 చొప్పున, వికలాంగులకు 6000, మంచానికే పరిమితమైన వారికి 15 వేల రూపాయలు అందిస్తున్నాము. మన దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వని అంత పించన్ మా రాష్ట్రంలో అందిస్తున్నాం అనడానికి గర్వపడుతున్నాం అని అన్నారు. పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే దానికి బదులు భార్యకు కొత్తగా వితంతువు పింఛన్ సుమారు 84 వేల మందిని రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మునిసిపల్ కమిషనర్ నహి మహమ్మద్, ఎమ్మార్వో రమాదేవి మరియు కూటమి ప్రభుత్వం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పొగాకు రహిత సమాజం ప్రభుత్వ లక్ష్యం

**- సిహెచ్ఓ లక్ష్మీదేవి**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** పొగాకు రహిత సమాజ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని, సి హెచ్ ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పొగ తాగుడవలన కలిగే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ప్రజల్లో అవగాహన కల్పించాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, స్టాఫ్ నర్స్ లలిత, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## త్వరితగతిన వితంతు పింఛన్ పంపిణీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** వైసీపీ హయంలో వితంతు పించన్ల కోసం నెలలు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం త్వరితగతిన పంపిణీ చేస్తున్నామని టిడిపి నాయకుడు ప్రభుత్వ అసుపత్రి అభివృద్ధి కమిటీ నెంబర్ శ్రీనివాసులు (చికెన్ శీనా) తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో ఎన్టీఆర్ భరోస పించన్ పంపిణీలో భాగంగా పట్టణంలోని 22వ వార్డు లో శనివారం ఉదయం ఇంటింటికీ వేళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరన్న గౌడ్, గోవిందు, వీఆర్వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కారును ఢీకొన్న కర్ణాటక ఆర్టీసీ బస్సు

**ప్రమాదంలో ఒకరు మృతి-నలుగురికి తీవ్ర గాయాలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కారును అతివేగంగా వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండల పరిధిలోని బూదగవి గ్రామం వద్ద చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలోని హంపి నుంచి కారు ధర్మవరం వెళుతుండగా, అనంతపురం నుంచి గంగావతి కి వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు బూదగవి గ్రామం వద్దకు రాగానే కారును కర్ణాటక ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న జాన్ రెడ్డి ( 65 ) అనే వ్యక్తి మృతి చెందాడు. మిగిలిన వెంకటరమణ, చెన్నమ్మ, రోహిన్ రెడ్డి, షనీ లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద ఘటన తెలుసుకున్న ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించి వివరాలను సేకరించారు. కారులో ఇరుక్కున్న క్షతగాత్రులను బయటకు తీయడానికి పోలీసులు, స్థానికులు తీవ్రంగా శ్రమించారు. గాయపడిన బాధితులను 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాధితులకు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.







## జిల్లా వ్యాప్తంగా కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్లు

### – పాత కేసుల్లోని నిందితులు, ట్రబుల్ మాంగర్స్‌లపై ప్రత్యేక దృష్టి
### – ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నేరాల అడ్డుకట్ట కోసం ముందస్తు చర్యలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఆయా పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన చేశారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి , వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి సతీ, సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ లో 26వ డివిజన్ లో 1 వతేదీ ఆదివారం కావడం తో ఒక రోజు ముందు గా పెన్షన్ సచివాలయం సిబ్బంది, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, కూటమి నాయకులు బోయ ఆదినారాయణ పాల్గొన్నారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్



# విద్యార్థి దశలోనే యోగాను అలవర్చుకోవాలి

### – డియంహెచ్ఓ డా.ఈబి దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణం లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ .డా.ఈబి దేవి ,ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్ ,మరియు యూనివర్సిటీ అధికారులు,ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ హనుమాన్ కేనాడి ,డా కేశవరెడ్డి , డా సపాన్ సిండే వారి సిబ్బంది, పాల్గొని యోగాసనాలు వేశారు. – ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగులు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు అందరూ యోగ వైపు మరలేల చూడాలని ,యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి కి యూనివర్సిటీ లో కారక్రమం నిర్వహించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ కి ధన్యవాదాలు తెలిపారు.

# 'నేటి దినపత్రిక సూర్య'లో వరుస కథనాల ఎఫెక్ట్

### – 650-2 సర్వే నెంబర్ లో పట్టాలన్నీ రద్దుకు అంగీకారం
### – 11 రోజులుగా చేపడుతున్న దీక్షకు దక్కిన ఫలితం
### – నిమ్మరసం ఇచ్చి తీర్చిన విరమింపజేసిన డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు
### – అర్హులైన వారికే అక్కడ ఇంటి పట్టాలిస్తాం : డిప్యూటీ తహశీల్దార్

ధర్మవరం మేజర్ న్యూస్: నేటి సూర్య దినపత్రిక లో వరుస కథనాల తో పాటు ప్లంబర్స్ లోని బాధితులతో పాటు సిపిఐ చేపట్టిన పోరాటాలకు ఫలితం దక్కింది. దీంతో ప్లంబర్ అసోసియేషన్ ముసుగులో ముగ్గురు వ్యక్తులు దోచేసిన ప్రభుత్వ భూమికి చెక్కు పడినట్లు అయింది. పట్టణంలోని చెన్నకేశవపురం ప్రధాన సర్కిల్ నందు గల 650-2 సర్వే నెంబర్లు అక్రమ ఇంటి పట్టాలను రద్దు చేస్తున్నట్లు తాసిల్దార్ సురేష్ బాబు ప్రకటించడంతో బాధితుల్లో ఆనంద డోలికల్లో మునిగిపోయారు. 650-2 సర్వే నెంబర్లు ప్లంబర్ అసోసియేషన్ పేరు చెప్పుకొని రాజు సురేంద్ర లతీఫ్ లు 60 కోట్ల రూపాయల విలువైన 76 ఫ్లాట్లను బినామీ పేర్లతో దక్కించుకొని అర్హులైన ప్లంబర్స్ కు తీవ్ర అన్యాయం చేసిన సంగతి సత్య సాయి జిల్లా వ్యాప్తంగా తెలిసిన విషయమే. దీంతో "నేటి సూర్య" దినపత్రికలో అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలు బినామీ పేర్లతో ప్రభుత్వ భూమిని పట్టాలుగా సృష్టించి దోచేయడంపై వరుసగా ప్రత్యేక కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. దీంతో అన్యాయానికి గురైన బాధిత ప్లంబర్స్ తో పాటు వారికి అండగా నిలిచిన సిపిఐ పార్టీ అక్రమాలపై ఎలుగెత్తారు. అక్కడ జరుగుతున్న అన్యాయాలపై అనేక ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకాలు నిర్వహించారు. చివరికి తహసీల్దార్ కార్యాలయం వద్ద గత 11 రోజులుగా నిరాహార దీక్షలు చేపట్టారు. "సూర్య" దినపత్రికలు వరుస కథనాలతో పాటు బాధ్యతలు చేపట్టిన ఉద్యమాల ఫలితం రెవిన్యూ అధికారులు దిగివచ్చారు. అక్కడ పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్కడ పట్టాలన్నీ అక్రమంగా పొందారన్న నిర్ధారణకు వచ్చారు. ఆ ప్రభుత్వ భూమిలో 76 మంది పట్టాలు పొందగా అందరి పట్టాలు తొలగిస్తు న్నట్లు డిప్యూటీ తాసిల్దార్ ప్రకటించారు. దీంతో అసలైన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

## సీరియస్‌గా తీసుకున్న జాయింట్ కలెక్టర్..

650-2 సర్వే నెంబర్లు కేవలం కొందరు వ్యక్తులు రాజకీయ పలుకుబడి ఉపయోగించి అక్కడ బినామీ పేర్లతో పట్టాలు పొందడాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి అటు ప్లంబర్స్ ఇటు సిపిఐ నాయకులు ముసుగు మధు తదితరులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ అక్కడ జరుగుతున్న అవినీతిని సీరియస్ గ తీసుకొని ఆర్డీవో తాసిల్దార్ కు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో అక్కడ పట్టాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అక్కడ ఇచ్చిన పట్టాలని ఫేక్ పట్టాలుగా నిర్ధారించినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు విచారించి నివేదిక అందజేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్చిన పట్టాలని రద్దు కు చర్యలు తీసుకోబోతున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ హామీ ఇచ్చారు.

## ఇక దీక్షలు విరమించండి....డిప్యూటీ తహసిల్దార్

650-2 సర్వే నెంబర్లు పూర్తిస్థాయిలో విచారించాం అక్కడ పట్టాలని అసంపూర్తిగా ఉండడంతోపాటు అర్హులైన వారికి దక్కలేదని విచారణలో తేల్చాం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టాలని రద్దు



సూర్య

11 Mar 2025 - Page 9

ప్లంబర్స్‌కు కేటాయించిన ప్లాట్లలో భారీగా అవినీతి అక్రమాలు

-రూ 60 కోట్ల విలువైన ఆస్తులు దుర్వినియోగం చేశారు
-ప్లంబర్స్ యూనియన్ ముసుగులో ముగ్గురు నాయకులే దోచేశారు
-గ్రీవెన్స్ లో సిపిఐ నాయకులు ఫిర్యాదు

చేస్తున్నాం... రద్దు చేస్తున్నట్లు నివేదికను కూడా మీ కు అందజేయ డానికి సిద్ధంగా ఉన్నాం.. 11 రోజులుగా చేపడుతున్న దీక్షలు విరమింప చేయాలని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు దీక్ష చేపడుతున్న వారిని కోరారు. రెవిన్యూ అధికారులు ఇచ్చిన స్పష్టమైన హామీ మేరకు దీక్షలు నిర్మింప చేయడానికి సమ్మతించడంతో శనివారం డిప్యూటీ తాసిల్దార్ దీక్ష చేపడుతున్న నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు.

## సిపిఐ పోరాట ఫలితం పేదలకు న్యాయం దక్కింది..

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

సిపిఐ చేపట్టిన పోరాటాల తో పాటు నేటి సూర్య దినపత్రికలో పాటు మరిన్ని పత్రికలు తోడ్పాటుతో అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూమిని తిరిగి ప్రభుత్వానికి దగ్గర చేయడం ఇది కేవలం మా పోరాట ఫలితమే అన్నారు.. ఎప్పుడు కూడా సిపిఐ పేదల పక్షాన నిలుస్తుందనడానికి ఇటువంటి కార్యక్రమాలే ప్రధాన తార్కానమని సిపిఐ కార్యదర్శి ముసుగు మదు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రం శెట్టి రమణ చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రమణ ప్లంబర్ ఎలక్ట్రికల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆజనేయులు, ఆదినారాయణ , తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, మసూద్, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, జనార్ధన్, వేణుగోపాల్ , షేక్షావలి, గౌస్ రాజం, ఓబులేసు, మహిళా నాయకురాలు లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు



సూర్య

12 Mar 2025 - Page 14

నింపాదిగా కొల్లగొట్టేశారు

# ప్రగతి రైలు కోచ్ రెస్టారెంట్‌ను సందర్శించిన గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం ప్రగతి రైలు కోచ్ రెస్టారెంట్ ని గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్త శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రగతి రైల్ కోచ్ రెస్టారెంట్ డైరెక్టర్ ఆనంద్, రాయల్ రంగ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ.. గుంతకల్ డివిజన్లోని రెండవ రైల్ కోచ్ రైల్వే శాఖ ఆదేశాలతో ఈ కోచ్ వారికి లైసెన్స్ మంజూరు చేయడం జరిగిందని, ప్రయాణికుల ఆహ్లాదం కోసం పాత రైల్వే భోగిని ప్రయాణికులు కూర్చొని ఆహార పదార్థాలు తినే విధంగా ఇందులో రెస్టారెంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహానగరాలలో ఇలాంటివి రైల్వే శాఖ ప్రయాణికుల విందు ,వినోదం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులోని ఆహార పదార్థాలను నాణ్యత కోసం రైల్వే ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి మంచి రుచికరమైన ఆహారాన్ని అందించడానికి ప్రతినిత్యం చర్యలు చేపడతామని తెలిపారు.

# ఒకటవ తేదీకు ముందే పింఛన్లు పంపిణీ

## -రూరల్ మండలంలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: క్యాలండర్ లో ఒకటవ తేదీ కూడా మారక ముందే ఇంటి వద్దకే వచ్చి పింఛన్ సొమ్ము కూటమి ప్రభుత్వం అందిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంత పురం రూరల్ మండల కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీకు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా హాజరై అధికారులు, నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్ పి వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి పాములాయి రఘు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కురుగుంట నారాయణస్వామి, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా, స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## - పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు కొటికి లక్ష్మీనరసప్ప

## - దంపతులను సన్మానించిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండల కేంద్రంలో నివసిస్తున్న ప్రధానోపాధ్యాయులు కొటికి లక్ష్మీనరసప్ప నేడు పదవీ విరమణ పొందిన సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు, అందరూ ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మీనరసప్ప-లక్ష్మీదేవి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ 1989లో ఉద్యోగ ప్రస్థానాన్ని కొనసాగించిన ఉపాధ్యాయుడు లక్ష్మీనరసప్ప తమ ఉద్యోగ బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తించారన్నారు. ఆయన 36 ఏళ్ల ఉద్యోగ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా తమ విధులను నిర్వర్తించారని పేర్కొన్నారు.ఆయన తన ఉద్యోగ ప్రస్థానాన్ని అత్యంత విజయవంతంగా కొనసాగించడం వెనుక ఆయన సతీమణి లక్ష్మీదేవి,వారి కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్తాడు గ్రామంలో ఇంటింటికి పెన్షన్లు పంపిణీ

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని మర్తాడు గ్రామలో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్దిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి ఇవ్వడం జరిగింది అన్ని చల్ల నాగరాజు పేర్కొన్నారు . సందర్భంగా మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్ల నాగరాజు మాట్లాడుతూ .. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో మర్తాడు గ్రామ పంచాయితీ సెక్రెటరీ రామాంజనేయులు , మాజీ ఎంపీటీసీ బోయ రాజు, వార్డు మెంబర్లు, దూదేకుల అనీఫ్ , పయ్యావుల సుబ్బారావు , కార్యకర్తలు పాల్గొన్నారు



## పొగాకు క్యాన్సర్‌కు కారణం..

# పొగకు ఉత్పత్తుల వాడకాలు జీవితాలను నాశనం చేస్తాయి

## - వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ పొగాకు నివారణ దినము సందర్భంగా మెడికల్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ రెస్పిరేటరీ మెడిసిన్, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్,ఎన్ఎస్ఎస్ యూనిట్, సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకాలు మన జీవిత లను చిన్నాభిన్నం చేస్తాయని, పొగాకు క్యాన్సర్ కు కారకమని,వైద్య విద్యార్థులు ఎవ్వరు పొగాకు ఉత్పత్తుల జోలికి వెళ్లవద్దని పిలుపు ఇచ్చారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె.ఎస్.ఎస్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితం లో పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ఉంటామని ప్రమాణం చేసుకుని మంచి ఆరోగ్యంతో జీవించి కుటుంబానికి రక్షణగా నిలవాలని,ఊపిరితిత్తుల క్యాన్సర్ కు పొగాకు దారితీస్తుందని తెలిపారు.ఆ తరువాత రెస్పిరేటరీ మెడిసిన్ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీధర్ పొగాకు ఉత్పత్తుల దూరంగా ఉంటామని అందరితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో శ్వాసకోసుల వ్యాధి విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ రామస్వామి, రెస్పిరేటరీ మెడిసిన్ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీధర్,డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ కావేటి సతీష్ కుమార్, డాక్టర్ సౌజన్య లక్ష్మి, ఇతరడాక్టర్లు డాక్టర్ సురేష్,డాక్టర్ ఆదినటేష్,డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ మనోరంజన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ వరదరాజులు,డాక్టర్ నీరజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు,పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సమర్థతకు మారుపేరు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్ - పదవీ విరమణ పొందిన అదనపు ఎస్పీకి ఘనంగా సన్మానం, వీడ్కోలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : క్రమశిక్షణ, అంకితభావం, సమర్థతకు మారుపేరు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి అని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ చేసిన అదనపు ఎస్పీని శనివారం స్థానిక పోలీసు కన్వెన్షన్ సెంటర్లో ఘనం గా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సన్మానసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అదనపు ఎస్పీగా డి.వి.రమణమూర్తి జిల్లాలో మంచి సేవలు అందించారన్నారు. పోలీసు పరిపాలనే కాకుండా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి విధులు అప్పగించినా విజయవం తంగా నిర్వర్తించారన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుని జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తెచ్చేలా పని చేయడం అభినందనీ యమన్నారు. మూడున్నర దశాబ్దాలకు పైబడి పోలీసుశాఖకు వివిధ హోదాల్లో సేవలందించిన అదనపు ఎస్పీ పదవీ విరమణ పొందాక శేష జీవితాన్ని సుఖసంతోషాలత్ గడపాలని... ఆయురారోగ్యాలు పుష్కలంగా కలగాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈసందర్భంగా సన్మాన గ్రహీతయిన అదనపు ఎస్పీ అడ్మిన్ డివి రమణమూర్తి మాట్లాడారు. పోలీసుశాఖలో చేరి ప్రజలకు సేవలందించడం సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లా ఎస్పీతో కలిసి ఈ జిల్లాలో పని చేయడం హ్యాపీ గా ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం ఉద్యోగంలో ఉంటుం దన్నారు. అనంతరం పదవీ విరమణ చేసిన అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తిని జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ షేక్ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు రవిబాబు, వెంకటేశులు, శ్రీనివాస్, మహబూబ్ బాషా, నీలకంఠేశ్వరరెడ్డి (ఏఆర్ ), గుర్నాథ్ బాబు, ప్రసాద్ రెడ్డి, బి.వి.శివారెడ్డి, ప్రభాకర్, మహేశ్వర్ రెడ్డి, ఏ ఓ రవిరాంనాయక్, సి.ఐ లు, ఎస్సైలు, పోలీసుశాఖ అనుబంధ విభాగాల అధికారులతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ..

## - పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత, మాజీ మంత్రి సాకే శైలజనాథ్

## - విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి పిలుపు



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాది కాలంలో ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్.సాకే శైలజనాథ్ అన్నారు.నియోజకవర్గం వైస్సార్సీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన ' వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్ ను పార్టీ నాయకులతో కలసి బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ... సూపర్ సిక్స్ వాగ్దానాలు ప్రజలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వాగ్దానాలు అమలు పరచడమే కాకుండా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. వైయస్సార్సీపీ కార్యకర్తల పైన నాయకుల పైన దాడులు,కేసులు హత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారన్నారు. అధికారంలోకి రావడానికి ఇచ్చిన మోసపూరిత హామీలను వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచాలని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకురావడానికి వెన్నుపోటు దినంగా జూన్ 4వ తేదీన వైఎస్ఆర్సిపి పిలుపునిచ్చిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సాకే శైలజనాథ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వెన్నుపోటు రాజకీయాలకు ఆద్యుడు మాస్టర్ డిగ్రీ ఉన్నవారు చంద్రబాబు నాయుడు అని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తిరుపతిలో మరోసారి ప్రజలను మోసం చేయడానికి శాసనాల పేరుతో వాగ్దానాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వెన్నుపోటు, రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. నార్పల మండలం లో జూన్ 4 వ తేదీ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల పక్షాన సాగిస్తున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఆరు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- ఆర్డీవో మహేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో "యోగాంధ్ర - 2025" కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న యోగాంధ్ర - 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అలాగే జూన్ 21వ తేదిన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జూన్ 10వ తేదీన ధర్మవరంలో నిర్వహించు యోగాంధ్ర - 2025 నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింటు కలెక్టరు పాల్గోనుదురని తెలిపారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి పలు శాఖలకు సంబంధించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. అలాగే యోగా అనేది మన జీవితంలో



ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు. ఈ సమావేశమునకు గౌరవ ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, డిఎల్పి శివకుమారి, మునిసిపల్ మేనేజర్, ధర్మవరం డివిజన్ లోని ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సిడిపిఓ లు, డ్వామా, డిఆర్డిఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాలి

**-కొండాపురంలో పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** చట్టాలు మరియు పౌర హక్కుల పై ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరమని వక్తలు తెలిపారు. శనివారం గోరంట్ల మండలంలోని కొండాపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో తహసిల్దార్ మారుతి అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నరేంద్ర కుమార్, ఎస్సీ ఎస్టీ మోనిటీరింగ్ కమిటీ జిల్లా సభ్యులు పెదపల్లి శ్రీనివాస్ నాయక్, డివిజన్ కమిటీ సభ్యులు గంగాధర్, విఆర్ఓ ప్రవీణ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి తోపాటు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో చదువుపై మక్కువ కలగాలని పిల్లలను తప్పనిసరిగా మంచి విద్య అందించేందుకు తల్లిదండ్రులు తోడ్పాటు ఇవ్వాలని విద్యతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ నాయక్, పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. అయితే కొండాపురం దళితవాడలో త్రాగునీటి సమస్యతో పాటు మురికి నీటి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో వీధులు అంధకారంలో ఉండడంతో తిరగలేకపోతున్నామన్నారు. కదిరి - గోరంట్ల రహదారి



నుండి కొండాపురం గ్రామానికి రావడానికి దాదాపు రెండు కిలోమీటర్ల పైగా మట్టి రోడ్డు గుంతలమయం కావడంతో వర్షాకాలంలో ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే తారు రోడ్డుతో పాటు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసిల్దార్ మారుతి, ఎంపిడిఓ నరేంద్ర కుమార్ లు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో భక్తులకు అన్నదానం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండలంలోని హంపాపురం గ్రామానికి చెందిన జానగాని ప్రభావతి , జానగాని ఆదినారాయణ దంపతు ల కుమారుడు జనగాని మహేష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక జాతీయ రహదారి పక్కన ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ పూజారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజుకు పెళ్లి రోజుకు అన్నదానాల నిర్వహించి సాటి మనుషులకు సాయం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జనగాని గోపాల్, జనగాన శివలక్ష్మి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు స్పందన - ప్రిన్సిపాల్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాల/పీజీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన రావడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో రెండు కంపెనీలు, కేఎల్ గ్రూప్స్ అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ తరఫున రఘునాథరెడ్డి, ఆర్డిజి టెక్నికల్ సపోర్ట్ తరఫున ఇర్షాద్ అహ్మద్



ఇంటర్వ్యూలను నిర్వహించారు అని తెలిపారు. జాబ్ మేళాకు మొత్తం 78మంది విద్యార్థులు హాజరుకాగా అందులో కే ఎల్ గ్రూప్స్కు 11 మంది ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కు 6 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులందరినీ శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ కళాశాల ప్రిన్సిపాల్ తదితర అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రైవేట్ పాఠశాల సంఘం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జాన్ రెడ్డి శనివారం కారు ప్రమాదంలో అనుకోకుండా మృతి చెందారు. ఈ మృతి పట్ల ప్రైవేట్ పాఠశాలల సంఘం గౌరవాధ్యక్షులు చాంద్ బాషా, అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి నరేంద్రతో పాటు పట్టణ ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్లు సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాన్ రెడ్డి కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో వారు కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వీరి ఆధ్వర్యంలో ప్రైవేట్ అసోసియేషన్ సంఘం అభివృద్ధి కూడా జరిగిందని తెలిపారు. జాన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రైవేట్ పాఠశాలల వారు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని టిడిపి నాయకులు శనివారం మండల ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. పెన్షన్ అనగా ఒకటో తేదీన ఇచ్చే వాళ్ళని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒకటో తేదీకి ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని వృద్ధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు గుర్రం శ్రీనివాసులు, కే విశ్వనాథ్, వై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పల్లకి సేవలో ఊరేగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను అర్చకులు సుదర్శన చార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తదుపరి వివిధ పూలమాలలతో, తులసి మాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 300మంది భక్తాదులు పాల్గొన్నారు. తదుపరి సాయంత్రం శ్రీ భూ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణములో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శంకర సంజీవులు, మేటి కల కుళ్లాయప్ప, దత్త శివ, రంగా శ్రీనివాసులు, రామాంజనేయులు, శాఖ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భర్త, అత్తమామల వేధింపులు తాళ లేక పట్టణంలోని శాంతినగర్ లో భాగ్య (33) పుట్టినిల్లు ఇంట్లోనే చీరతో ఉరివేసుకొని మృతి చెందిందని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల క్రితం అంగరంగ వైభవంగా కట్నంతో సహా నగలు కూడా ఇచ్చి ఘనంగా వివాహం జరిపించడం జరిగిందన్నారు. వివాహం అయినప్పటి నుండి మరింత కట్నం వేధింపులు అధికం కావడంతో తరచూ తల్లిదండ్రులతో బాధపడేదని వారు తెలిపారు. తదుపరి తల్లిదండ్రులు పెద్దలతో పంచాయితీ పెట్టించి ఒప్పించి తిరిగి కాపురానికి పంపడం జరిగింది అన్నారు. కానీ భర్త, అత్తమామల వేధింపులు తిరిగి ప్రారంభం కావడంతో ఆ బాధలు తాళలేక గత 20 రోజుల కిందట తన పుట్టినిల్లు అయిన ధర్మవరంలోని శాంతి నగర్ చేరుకుంది అని తెలిపారు. తిరిగి భాగ్య తన బాధను తల్లిదండ్రులతో చెప్పుకుంది. నా జీవితం ఇంతే,, నాకు న్యాయం జరగదు అని మనోవేదనతో చనికమైన ఆవేశంలో తల్లి ఇంట్లోనే చీరతో ఉరి వేసుకుని మృతి చెందిందని తెలిపారు. భర్త వేంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు లెక్చరర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు కలరని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని సిఐ తెలిపారు.

## మున్సిపల్ ఆదాయంతోనే అభివృద్ధికి ఖర్చు పెట్టాలి

**-కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ బిల్లులు చేయరాదు**

**-పలువురు కౌన్సిలర్ల డిమాండ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపల్ ఆధాయంతోనే అభివృద్ధికి ఖర్చుచేయాలని, కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ నుండి బిల్లులు చేయకూడదని అనేక కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్కు డిమాండ్ చేశారు. స్థానిక కౌన్సిల్ సమావేశపు భవనంలో శనివారం చైర్పర్సన్ కాచర్లలక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది.



ఈ సందర్భంగా కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తంరెడ్డిలు మాట్లాడుతూ... మున్సిపల్ స్థలాలకు కంచె, స్తంబాలు నాటిన వివరాలు తెలపాలన్నారు. నాలుగురోజుల్లో సమాచారం అందిస్తామని కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీ కి సంబంధించిన 90 లక్షలు బకాయిలు ఉందని ఎందుకు వసూలు చేయలేదని ప్రశ్నించారు. గతంలో మార్కెట్ దగ్గరకు మాత్రమే కాయగూరలు, చేపలు మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కూరగాయల మార్కెట్ కు అవతల ఉన్న షాపులు వల్ల వారికి ఆదాయం లేకుండా పోయిందని బాడుగలు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. కావున వెంటనే తోపుడుబండ్లను, బయట గల షాపులను వ్యాపారం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ సూచిస్తూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, సాయి కృష్ణ, డి ఈ కళావతి, కృష్ణారావు, టి పి ఆర్ ఓ విజయ్ భాస్కర్, టిపిఓ అలివేలమ్మ, ఆర్వో ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించిన ఎమ్మెల్యే



రొళ్ల మేజర్ న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.ఇందులో భాగంగా.. సత్యసాయి జిల్లా రొళ్ల మండలంలోని గుడ్డగురికి దాసప్పపాలెం గ్రామాల్లో భరోసా పెన్షన్ లబ్ధిదారులకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పెన్షన్లను అందజేయడం జరిగినది.ఒకరోజు ముందే పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,ఇంచార్జ్ భరత్, ఈరన్న,నాగరాజు, హేమంత్,మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాజీ ఆలయ రాజగోపురం నిర్మాణానికి ఆర్థిక సాయం..



రొళ్ల మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా రొళ్ల మండలం జిరిగేపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమ్మాజీ ఆలయ ధర్మ ప్రచార సేవ పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రాజగోపురం ఆలయం చుట్టూ ప్రహరీ గోడ చంద్రశాలకు గాను తమ వంతు సాయంగా మల్లచంద్ర గ్రామానికి చెందిన రాధిక,గౌడ,అను దాతలు ఒక లక్ష ఒక్క రూపాయి విరాళం అందించారు.ఈ సందర్భంగా..ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..జిరిగేపల్లి అమ్మాజీ ఆలయ అభివృద్ధికి దాతలు భక్తాదులు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి డాక్టర్ ఆఫ్ డేవినిటీ అవార్డు

### –నియోజకవర్గ ప్రజలు, స్వామివారి భక్తాదుల హర్షం




మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమానంద ఆశ్రమ వ్యవస్థాపకులు వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి శనివారం జర్మనీ దేశానికి చెందిన సాంస్క్రిట్ యాన్సీయంట్ యోగ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ డివినిటీ అవార్డును మరియు సన్మానసభను శనివారం తమిళనాడు రాష్ట్రంలోని ఊటి పట్టణంలో ఉన్న జింపాంగ్ హొటల్లో వారు అవార్డును అందచేసి మర్యాదపూర్వ కంగా సన్మానించారు.. భూమానంద ఆశ్రమంలో ధనుంజయ స్వామి వారు చేస్తున్న సామాజిక సేవలను అదేవిధంగా ఆశ్రమంలో నిత్యా అన్నదానం, ఉచిత వాస్తు సలహాల వంటి సేవా కార్యక్రమాలను మెచ్చి డాక్టర్ ఆఫ్ డివినిటీ అవార్డును సాంస్క్రిట్ యాన్సీయంట్ యోగ యూనివర్సిటీ వారు అవార్డును అందచేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు అదేవిధంగా స్వామివారి భక్తాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వికసిత్ కుషి సంకల్ప అభియాన్ పై అవగాహన



కదిరి రూరల్, మేజర్ న్యూస్ :కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు, కుటాగుళ్ళ గ్రామాలలో రైతు సేవా కేంద్రం నందు శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పై శాస్త్రవేత్త జిటి. మాధవి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అయితే రైతు భూసార పరీక్ష పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అభివృద్ధి పరిచిన ఆముదం ఐ సి హెచ్ 5 విత్తనాలను ఒక్కో గ్రామంలో ఇద్దరేసి రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జాతీయ నూనె గింజల పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ పంటల సాగు అధిక దిగుబడుల సాధన తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య ఉద్యానవన అధికారి ప్రతాపరెడ్డి మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, జెడి సనావుల్లా, రైతు సేవా కేంద్ర అధికారులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ల ఆవిష్కరణ..



రొళ్ల మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల అగళి మండల కేంద్రాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన నిర్వహిస్తున్న వెన్ను పోటు దినం కార్యక్రమం వాల్ పోస్టర్లను రొళ్ల అగళి మండలాలకు చెందిన వైయస్సార్సీపి నాయకులు మరియు సమన్వయకర్త ఈరలకప్ప,రొళ్ల జడ్పిటిసి బి,అనంతరాజు,,రొళ్ల మండల కన్వీనర్ కె,నరసింహారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు మండల కమిటీ అధ్యక్షులు వార్డు మెంబర్లు కార్యకర్తల ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగినది.

## మీకు సమస్యలు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయండి : డిఎస్పి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మీకు ఏమైనా సమస్యలు ఉంటే తమకు వచ్చి ఫిర్యాదు చేస్తే న్యాయం చేసే బాధ్యత మాదని హిందూపురం డి.ఎస్.పి మహేష్ తెలిపారు. శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేమకేతేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కాలనీ వాసులు సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా కాలనీ వాసులకు పౌర హక్కుల దినోత్సవం గురించి వివరించారు. మీ కాలనీ లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని, మీకు ఇబ్బందులు కలిగేలా ఎవరైనా ప్రయత్నిస్తే తమకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. అలాగే సైబర్ క్రైమ్ లో ఫోక్సో చట్టం, బాల్య వివాహాలు తదితర వాటిపై కాలనీ వాసులకు వివరించారు. ఈ



కార్యక్రమంలో ఎస్సై మునీర్ అహ్మద్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## పాలపాటిదిన్నె ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు




నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి తమలపాకు అలంకరణ, అర్చ నలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూప దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఆధ్వ ర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధులకు, వికలాంగులకు, వితంతు వులకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రూ. 4000 పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు 28వ వార్డు మాజీ కౌన్సిలర్ తాత శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల 1వ తేదీని పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఒకటో తేదీ ఆదివారం రావడం తో ఒకరోజు ముందుగానే వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్య మంత్రి, కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో పాటు టిడిపి నాయకులు చంద్రశేఖర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోండి

### – ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి కళాశాల లో విద్యార్థులకు తరగతులు ప్రారంభం కాబోతున్నాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఎం బైపీసీ, ఎంపీసీ, బైపి సి, హెచ్ ఇ సి, సిఈసి వంటి జనరల్ గ్రూపులతోపాటు సెరికల్చర్, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ వంటి ఒకేషనల్ గ్రూప్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, కాలేజ్ బ్యాగ్స్, ప్రాక్టికల్ రికార్డ్స్, ప్రాక్టికల్ లు , ఎంసెట్, నీట్ మెటీరియల్ లు ప్రభుత్వం వారు ఉచితంగా అందించనున్నారు. ఇప్పటికే ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. తరగతులు ప్రారంభం కాబోతున్నాయి. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు కళాశాల యందు తమకు నచ్చిన గ్రూపులో ప్రవేశం పొందాలని కోరారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మహిళా అధ్యక్షుల తోట సరోజమ్మ



తనకల్లు, మేజర్ న్యూస్ :కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపి ణీలో శనివారం మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ తోపాటు యువ నాయకుడు ప్రతాప్ రెడ్డి, సచివాలయ సిబ్బందితో కలిసి తనకల్లులో లబ్ధిదా రుల ఇంటికి వద్దకే వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించి వారి ఇంటి వద్దకి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ దారిని ఇబ్బంది పడకూడదని ఒక్కరోజు ముందే పంపిణీ కార్యక్రమం చేపట్టడంతో పెన్షన్ దారులకు పండగ వాతావరణం ఏర్పడిందని అన్నారు.




## పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఆదర్శ నగర్ లోని నిత్యసురభి, పుట్టినిల్లు ఆశ్రమం వద్ద పేదలకు శనివారం అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు వారి తాతగారు స్వాతంత్ర సమరయోధులు పెనుగొండ మాజీ సమితి ప్రెసిడెంట్ రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుశీల, భాగ్యలక్ష్మి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కృష్ణ షిరిడి, లక్ష్మీనారాయణ, మణిదీప్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలంలోని కటారుపల్లి క్రాస్ సమీపాన కదిరి –రాయచోటి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై వస్తున్న కుమ్మితి చంద్ర ప్రసాద్ (30) ను టిప్పర్ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందారు. బంధువులు తెలిపిన మేరకు.. ముదిగుబ్బ మండలం కొట్టాల గ్రామానికి చెందిన కుమ్మితి చంద్రప్రసాద్ మండలంలోని జురుకువారిపల్లి గ్రామంలో వివాహం చేసుకున్నారు. రెండు రోజుల క్రితం మృతుడు అత్తగారింటికి వచ్చారు. శనివారం ద్విచక్ర వాహనం లో గాండ్లపెంట కు వెళ్లి తిరిగి జురుకువారిపల్లి గ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరు కొని బోరున



వినిపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కదిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడికి భార్య శ్రావణి, కుమారుడు, కుమార్తె సంతానం గా ఉన్నారు.

# పోలీసు ఉద్యోగం వరం లాంటిది..

## - ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశం - ఎస్పీ పి.జగదీష్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో పదవీ విరమణ చేసిన ఇద్దరు ఎస్సైలతో కలిపి ఏడుగురు పోలీసు అధికారులకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేశారు. పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను ఎస్పీ ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. సుమారు మూడు నుండీ నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడం ప్రశంసనీయం. పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయం. ఇన్నాళ్లు పోలీసుశాఖ, ప్రజలు, పిల్లల కోసం పని చేశారు. ఇకనుండీ మీకోసం జీవించాలని ... ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా గడపాలి...పిల్లలు కూడా ప్రేమ, బాధ్యతలతో తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్సన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు రామాంజినేయులు, ఎస్సై, జిల్లా స్పెషల్ బ్రాంచి, చంద్రశేఖర్, ఎస్సై, ట్రాఫిక్ పోలీసు స్టేషన్, అనంతపురం, శ్రీధర్ బాబు, ఏఎస్సై, యాడికి పోలీసు స్టేషన్, శివశంకర్ , ఏఎస్సై, అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్, ఈశ్వర్, ఏఎస్సై, కనేకల్లు పోలీసు స్టేషన్, అయూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్, ఒన్ టౌన్, అనంతపురం, వెంకటేశులు, కానిస్టేబుల్, ఒన్ టౌన్ పోలీసు స్టేషన్, అనంతపురం

### జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం

వీరందరికీ జిల్లా ఎస్పీ తన చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ ఏడుగురికి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి రవిరాం నాయక్, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , విజయ భాస్కర్ గౌడ్, హరినాథ్, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్ బాషా, బాబ్జాన్ , రమేష్ నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, హిందూపురం టౌన్

# కదిరి పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం

## - ఎమ్మెల్యే కందికుంట సహకారంతో ముందుకు సాగుదాం - మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా



కదిరి, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సహాయ సహకారాలతో కదిరి మున్సిపాలిటీని అభివృద్ధి పరుచుకుందామని, ఎమ్మెల్యే సహకారంతోనే కదిరి అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నీసా తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు చైర్పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ముందుగా కౌన్సిల్కు అభినందనలు తెలియజేస్తున్న ట్లు పేర్కొన్నారు. నూతన పాలకవర్గానికి సమయం తక్కువగా ఉందని అయినా కూడా ఎమ్మెల్యే కందికుంట సహకారంతో అభివృద్ధి చేద్దామని తెలిపారు. మనకు అండగా ఎమ్మెల్యే ఉన్నారని, శాంతి వంతంగా సమస్యలపై చర్చించుకుందాం అని, ఆవేశపూరితంగా మాట్లాడడం ఎవరు చేయవద్దని చూపించారు. మనమంతా మన కదిరి పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలు మనల్ని ఎన్నుతున్నారని వారి నమ్మకాన్ని నిలపాల్సి న బాధ్యత కౌన్సిలర్లు అందరిపై ఉందన్నా రు. కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా మాట్లాడుతూ పట్టణం లోని బైపాస్ రోడ్డు నందు ఓ వ్యక్తి మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించుకొని పెద్ద భవనం నిర్మిస్తున్నారని దీనిపై తాను గతంలో ఫిర్యాదు చేశానని ఇప్పటికి కూడా చర్యలు శూన్యమని వాపోయారు. నిరంతరాయంగా పనులు చేస్తున్న మున్సిపల్ అధికారులు ఎందుకు అడ్డుకోలేదని కమిషనర్ ను ప్రశ్నించారు. విషయం పై కమిషనర్ కిరణ్ కుమార్ స్పందిస్తూ తాము పనులు అడ్డుకోవడం జరిగిందని, భవన నిర్మాణం పై కేసు నమోదు చేసి కోర్టుకు వెళ్తున్నామని చెప్పారు కోర్టు అనుమతితో తాము చర్యలు చేపడతామన్నారు. వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి మాట్లాడుతూ ముందుగా నూతన కౌన్సిల్ కి అభినందనలు తెలియజేస్తు న్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇటీవల భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో గోరంట్ల మండలానికి చెందిన వీర జవాన్ మురళి నాయక్ దేశం కోసం ప్రాణాలర్పించారని, అలాంటి వీర జవాన్ కు మనమంతా కలిసి నివాళులర్పించాలని పేర్కొనగా కౌన్సిల్ ఐదు నిమిషాల పాటు మౌనం పాటించింది. అలాగే పలువుడ్ కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు జరగడం లేదని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ ను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కిరణ్ కుమార్ , అధికారులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## - హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తోందని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం లో శనివారం లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను వారు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకొని అనంతరం బిల్లులను సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 15 మంది కి గాను 9.68 లక్షల రూపాయలను లబ్ధిదారులకు చెక్కుల ద్వారా వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోనిపేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందుకోసం అధునాతన పరికరాలు సమకూర్చడం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమను ఆర్థికంగా ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడుకి అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు లబ్ధిదారులు కృతజ్ఞ తలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాయ కులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

## - పింఛన్ దారులతో ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే



గుమ్మగట్ట , మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం, గొల్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శనివారం ఉదయం ఆయన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు ఘనంగా స్వాగతం పలికారు. తమ అభిమాన ఎమ్మెల్యే తమ గ్రామం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే,కు పూలమాల వేసి స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షనర్ల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి పెన్షన్లు అందించి వారితో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న,కెపిదొడ్డి నాగరాజు ఉస్మాన్ సాబ్, జగదీష్,ప్రకాష్,ముత్తయ్య, మాజీ సర్పంచ్ గంగాధర, టిడిపి యువ నాయకుడు బెలోడు సంజీవ,కుషాల్, తిప్పేస్వామి, హరినాథ్,వెంకటేశులు, ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, రమేష్, పరమేశ్,పైదొడ్డి రాజు,సంబంధిత అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116



## వికలాంగులపై దాడులను ఆపాలి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయతీలోని సంత గురు రవిదాస్ కాలనీ లోని వికలాంగులపై జరుగుతున్న దాడులకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్ ని కలవడం జరిగింది . ఈ కాలనీలో ఎక్కువ భాగం వికలాంగులున్న నేపథ్యంలో వికలాంగుల లీడర్ అయినటువంటి హరినాథ్ రెడ్డి పైన ఇదే కాలనీ నివాసురాలైన ఉషారాణి మరియు ఇతని అనుచర వర్గం పదేపదే వికలాంగత్వం పేరుతో దూషిస్తూ ఇబ్బంది పెట్టుతున్న వైనం. ఇది గత నాలుగు నెలలు జరుగుతుంది ఇంతకుమునుపే సీఐ హేమంత్ కి పిటిషన్ కూడా ఇవ్వడం జరిగింది. పదేపదే స్టేషన్ చుట్టూ తిరిగినా కూడా సంబంధిత బాధితులకు న్యాయం చేయని పక్షంలో ఈ నెల 27వ తారీకున ఎస్పీ సమక్షంలో పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ పిటిషన్ ను రాప్తాడు డీస్పీ కి పంపడం జరిగింది. దీనిని డీస్పీ సిఐ పంపడం జరిగింది. సి ఐ అందుబాటులో లేకపోవడం తో ఎస్ ఐ ఆధ్వర్యంలో దివ్యాంగ సంఘాల నాయకులు తో మాట్లాడటం జరిగింది. ఇప్పటికి కూడా వికలాంగులను కించపరిచే విదంగా మాట్లాడటం ఎంత వరకు సమ%శీ%జసం, ఒక మహిళ అయ్యుండి ఇలా ప్రవర్తిస్తే ఎలా అని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, రాష్ట్ర న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, జిల్లా కార్యదర్శి రాజేష్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

## ఇంగ్లీష్ పదోన్నతుల కోసం 3వ రోజు ధర్నా..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శారద నగర పాలక బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు పెంచాలని వరుసగా 3వ రోజు ధర్నా జరిగింది. ఇందులో సూర్యుడు,సురేష్, కృష్ణారెడ్డి,సూర్యనారాయణ, లక్ష్మీదేవి, విజయశ్రీ, గాయత్రి, శివప్రసాద్, లక్ష్మీనారాయణ, రంగప్ప, శ్రీనివాసులు, రంగారెడ్డి, ఓబిరెడ్డి, మల్లరాజు, జలాన్ ఖాన్, భాస్కర్, నూరూల్ సాహెబ్, మల్లికార్జున, ఆరుడప్ప, నరసింహులు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు. ధర్నాకు మద్దతు ఇచ్చి కులశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు నాయక్, శ్రీనివాసరెడ్డి,కరణం హరికృష్ణ, బి కేశవరెడ్డి పెద్దన్న,రఫీ ఉద్దీన్, శివానందరెడ్డి, పెద్దన్న, తిమ్మారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వేణుగోపాల్ తదితరులు ప్రసంగించారు.

## 3న ఇండోర్ స్టేడియంలో కబడ్డీ టోర్నమెంట్

### – ఆసక్తి గల క్రీడాకారులు నమోదు చేసుకోండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మత్తు పదార్థాల వ్యసనాల నుండి యువతను దూరం చేసేందుకు.. నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రోత్సహంతో ఈనెల 3న జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో కబడ్డీ టోర్నమెంటును జిల్లా క్రీడాపాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాల కోసం సెల్: 9885306643 కు సంప్రదించాలని తెలిపారు.

## వికలాంగుడు మృతి



కూడేరు మేజర్ న్యూస్:- కూడేరు గ్రామానికి చెందిన వికలాంగుడు రామాంజనేయులు (46) శనివారం మృతి చెందాడు. శనివారం ఉదయం సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పింఛన్ అందజేశారు. తర్వాత ఉన్నట్టుండి హఠాతు మరణానికి గురయ్యాడని బంధువులు తెలిపారు. మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, మృతుడి పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు.

## హంద్రీనీవా కాల్వపై కల్వర్టు ఏర్పాటు చేయాలి

### – మబ్బువారి పల్లి గ్రామస్తులు డిమాండ్

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మబ్బువారి పల్లి గ్రామ సమీపంలోహంద్రీనీవా కాలువ కు ఒక పక్క గ్రామం, మరోవైపు గ్రామానికి చెందిన రైతుల భూములు ఉన్నాయి. రైతులు పొలాలకు, పశువుల మేత కోసం వెళ్ళడానికి హంద్రీనీవా కాలువపై కల్వర్టు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి సమీపంలో హంద్రీనీవా కాలువ వెళ్లిందని, మా భూములు కాలువ అవతల ఉండడంతో పొలాలకు వెళ్లడానికి పశువులు మేపు కోవడానికి ఇబ్బందిగా ఉందని, ఉన్నతాధికారులు స్పందించి ఈ కాలువ పనుల భాగంగా కల్వర్టును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

# విలువలతో కూడిన విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది

### – పోలీస్ పిల్లల సమ్మర్ క్యాంపు-2025 ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు పోలీస్ పిల్లల సమ్మర్ క్యాంపు-2025 ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొని ప్రసంగించారు. పిల్లలకు విలువలతో కూడిన విద్య చాలా ముఖ్యం. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఈ దిశగా సపోర్ట్ చేయాలి. కేవలం చదువే కాకుండా పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇతర రంగాలలో రాణించే విధంగా నేర్పించాలి. వేసవి సెలవుల్లో పిల్లలు ఫోన్లు, టి.వి లు, ల్యాప్ టాప్ లతో సమయం వృథా చేయకుండా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ప్రతీ ఏటా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పిల్లల సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నాం. ఇక్కడ నేర్చుకున్నవి మరింత మెరుగు పడటానికి వారంలో కనీసం రెండు మూడు గంటలైనా సాధన చేయించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విద్యా సంబంధిత అంశాలను ఈ సమ్మర్ క్యాంపులో అందించడం జరిగింది. పిల్లలకు వేసవి సెలవులను ఆసక్తికరంగా గడిపే అవకాశం , పిల్లలకు నైపుణ్యాలు లభించాయి. అనంతరం... సమ్మర్ కోచింగ్ క్యాంపులో



వివిధ పోటీలలో రాణించిన విద్యార్థులను అభినందిస్తూ మై భారత్ విభాగం వారి సహకారంతో మెడల్, మెమొంటో, ప్రశంసా పత్రాలను ఎస్పీ గారి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, మై భారత్ స్టేట్ కో ఆర్డీనేటర్ భరత్ కుమార్, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్ బాషా, బాబ్జాన్ , రమేష్ నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, పోలీస్ రక్షక్ ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదికలో భాగస్వాములు కండి

### – రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికలో భాగస్వాములు కావాలని జెవివి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు. సంగమేష్ నగర్ లోని జెవివి కార్యాలయంలో శనివారం సభ్యత్వ ప్రచారంనకు సంబంధించిన పోస్టర్ల విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్,ప్రగతి కోసం సైన్స్,దేశ స్వావలంబన కోసం సైన్స్,అనే నినాదాలతో గత 38 సంవత్సరాలుగా తెలుగు ప్రజలతో మమేకమై శాస్త్రీయంగా ఆలోచించాలని, మానవత్వంతో జీవించాలని ఆకాంక్షిస్తూ శాస్త్ర ప్రచారంలో ప్రజలను చైతన్య పరచటంలో జెవివి తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు. మనము చేసే శాస్త్రీయ ఆలోచన క్రమాన్ని ఆటంకపరచి,అడ్డుకునే శక్తులు ప్రస్తుత సమాజంలో అనేకం ఉన్నాయని అలాంటి వాటినుండి ప్రజలను అప్రమత్తం చేసే కర్తవ్యం జనవిజ్ఞాన వేదిక చేస్తుందని అన్నారు.మన తెలుగు రాష్ట్రాల్లో పనిచేస్తున్న అతి పెద్ద ప్రజాసైన్స్



ఉద్యమవేదిక జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి జూలై 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, జిల్లాలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో జెవివిలో సభ్యులుగా చేరాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్,నగర నాయకులు రామి రెడ్డి,తిరుపాల్,ప్రసాద్ రెడ్డి,ప్రసాద్, లక్ష్మీనారాయణ,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యంతోనే ధూమపాన నిషేధం సాధ్యం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజల్లో చైతన్యం వస్తేనే దూమపానం నిషేధం సాధ్యమని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ తెలిపారు.స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు ధూమపానం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేయడం ధూమపానం మానేందుకు ప్రోత్సహించడమే అన్నారు. డబ్ల్యు యచ్ ఓ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం ధూమపానంతో 8 మిలియన్ల మందికి పైగా మరణిస్తున్నారు, ఇందులో 1.3 మిలియన్ల మంది పాసివ్ స్మోకింగ్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వ్యక్తులు,సమాజం మరియు ప్రభుత్వాలు పొగాకు రహిత ప్రపంచం వైపు అడుగులు వేయాలని తెలిపి అనంతరం ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ జాతీయ సేవ పథకం పిఓ జి.ఆనంద్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## స్పందన పిటిషన్‌పై డిఆర్ఓ విచారణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం పాములాయి గ్రామానికి చెందిన ఎం లక్ష్మీదేవి ఇంటి స్థలంలో న్యాయం చేయాలని బాధితురాలు స్పందనలో ఇచ్చిన పిటిషన్ పై డిఆర్ఓ మలోలా శనివారం ఆ గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. ఈ సందర్భంగా పాములాయిలో ఏం లక్ష్మీదేవి ఇంటికి వెళ్లి డిఆర్ఓ విచారించగా.. ఆమె తమ సమస్యను డిఆర్ఓ కు వివరించారు. పాములాయి గ్రామం లోని సర్వే నెంబర్ 168-3లో 3 స్థలం 2010 సంవత్సరం లో కొనుగోలు చేశామని అప్పటినుంచి ఇప్పటివరకు ఆ స్థలం లోకి పోనివ్వకుండా జగన్నాథం, శివ అనే వీరు అడ్డు పడుతున్నారని వివరించారు. అనంతరం డిఆర్ఓ మలోల, రూరల్ ఆర్ ఐ సందీప్ కృష్ణ , వీఆర్వో హనుమంతును సచివాలయం సర్వేయర్ బాబ్ జాన్ లతో విచారించి.... బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు.



## భూపతిరాజు.. చౌకబారు మాటలు మానుకో!

### – ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మండిపాటు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భూపతిరాజు.. నోరు అదుపులో.. పెట్టుకుని మాట్లాడాలని.. స్థాయిని మరిచి చౌకబారు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు ఏపీజేఏసీ అమరావతి ఛైర్మన్, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.ఆంజనేయ కుమార్ (చంటి), అనుపమలు శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వారు మాట్లాడుతూ.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వంలో రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని.... ప్రతినెలా ఒకటో తేదీనే రెవెన్యూ ఉద్యోగులకు జీతాలు పడుతున్నాయన్నారు. అయితేఉద్యోగుల కోసం బొప్పరాజు నిరంతర కృషిని చూసి ఓర్వలేక, వారిని నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఈ భూపతిరాజును అడ్డంపెట్టుకుని, అతనితో చౌకబారు, తప్పుడు మాటలు మాట్లాడిరచారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పెద్దలను అధికారంలో ఉన్న ప్రభుత్వానికి దగ్గరయ్యే ప్రయత్నంలో రాజకీయ నాయకుడికి ఏమాత్రం తీసిపోకుండా వాళ్ళ అడుగులకు మడుగులొత్తి వీఆర్ఓలకు చేసిన అన్యాయన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల్ని తాకట్టు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఇష్టానుసారంగా మాట్లాడితే చట్టపరమైన చర్యలకు కూడా వెనుకాడేది లేదని హెచ్చరించారు. సంఘ నాయకుడివైతే సభ్యుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలి తప్ప, ఎవరినో సంతోషపెట్టడానికి ఇలాంటి చౌకబారు మాటలు భవిష్యత్‌లో మాట్లాడొద్దని హెచ్చరించారు.

## సామాజిక చైతన్యంతోనే సమాజంలో మార్పు

### – మూఢనమ్మకాలను పారద్రోలుదాం

### – ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి – జిల్లా ఎస్పీ రత్న



మడకశిర,మేజర్ న్యూస్: ఆధునిక యుగంలో కూడా సామాజిక అంతరాలు, మూఢనమ్మకాలు అక్కడక్కడ కొనసాగుతుండడం బాధాకరమని, పౌర హక్కుల పరిరక్షణ కోసం సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బుల్లసముద్రం గ్రామంలో ఉన్న సూర్య విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో శనివారం పౌర హక్కుల దినోత్సవ సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,చదువు, సామాజిక చైతన్యంతోనే పరిస్థితుల్లో మార్పు వస్తుందని, ఒక గొప్ప మార్పునకు మడకశిర నుంచే అందరం కలిసి శ్రీకారం చుట్టాలని ఆమె పేర్కొన్నారు.మడకశిర ప్రాంతంలో ఇంకా అక్కడక్కడ రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుండడం ఇటువంటి వాటికి స్వస్తి చెప్పాలన్నారు. ప్రాథమిక హక్కుల్లో స్వేచ్ఛ, సమానత్వం ముఖ్యమైనవన్నారు.

ఈ హక్కులను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరిలో చైతన్యం అవసరమన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను నియంత్రించడంతోపాటు మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతర కృషి చేస్తున్నామన్నారు. సాంఘిక వివక్షకు ప్రధానంగా బలైపోతున్న బలహీనవర్గాలు, మహిళలు, చిన్నపిల్లలను రక్షించేందుకు రాజ్యాంగంలో పటిష్టమైన చట్టాలు ఉన్నాయన్నారు. అన్ని రకాల వివక్షలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలన్నారు. పౌరుల హక్కుల పరిరక్షణకు చట్టం పూర్తిగా సహకరిస్తుందన్నారు. సామాజిక వివక్ష, అంతరాలు తొలగించేందుకు ధైర్యంగా ప్రతి ఒక్కరూ ఫిర్యాదు చేయడానికి ముందు ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కృషివల్లే అనేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు .జిల్లాలో మహిళలు, చిన్నపిల్లలు, బలహీన వర్గాలపై ఎలాంటి దాడులు జరిగినా చట్టరీత్యా కఠినంగా శిక్షిస్తామన్నారు. అభివృద్ధికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతం మడకశిర అని, ఇలాంటి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి సామాజిక చైతన్యంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు రోడ్డు ప్రమాదాలు , అసాంఘిక కార్యకలాపాలు ,అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ, బాధితులకు పరిహార అందించే సమాచార పోస్టర్లను సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, తాసిల్దార్ కరుణాకర్ సిడిపిఓ మల్లేశ్వరి, సిఐ లు నాగేష్, రాజ్ కుమార్, ఎస్ బి ఎస్ ఐ ముని ప్రతాప్, పలువురు ప్రముఖులు, సర్పంచ్ రంగమ్మ, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ డాక్టర్‌కు ఘనంగా పదవీ విరమణ సత్కారం

-కళాశాల అభివృద్ధికి ఎనలేని కృషి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ జి. రామకృష్ణ ఆరు వసంతాల పాటు విధులు నిర్వర్తించి, కళాశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఎస్.కె యూనివర్సిటీ పరీక్ష విభాగ అధిపతి డాక్టర్ రమణ, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మురళీధర్ రావు, రంగస్వామి, ఎస్కే యూనివర్సిటీ కామర్స్ ప్రొఫెసర్ ఆంజనేయులు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రామకృష్ణ పదవీ విరమణ కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దంపతులను శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆయనకు పలువురు జ్ఞాపికలను అందించి, ప్రిన్సిపల్ జి రామకృష్ణ సేవలను కొనియాడారు, ఆరేళ్ల పాటు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తించి, కళాశాల అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించినట్లు వక్తలు కొనియాడారు. ఎన్ సి సి తెప్పించడంలో, ముఖ్యంగా కళాశాలకు ఏ గ్రేడ్ తీసుకురావడంలో ప్రిన్సిపల్ ప్రముఖ పాత్ర పోషించినట్లు కీర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మయ్య, జ్ఞానేశ్వర్, రఘురామమూర్తి, విశ్రాంత ప్రిన్సిపాల్ కేకే ప్రసాద్, సిబిడిసి సభ్యులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 2వ తేది ప్రజావేదిక



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఈ నెల 2న ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు తహశీల్దార్ డి ఓబు లేసు తెలిపారు. శనివారం స్థానిక తహశీ ల్దార్ కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమా వేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ పట్టణంలోని గుత్తి ఆర్ యస్ వసుధ ఫంక్షన్ హాల్ నందు జూన్ 2వ తేది జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి ప్రజల సమస్యల ప్రజావేదిక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యనా రాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తోపుదుర్తిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టీడీపీ మండల కన్వీనర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామం లో టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికారులతో కలిసి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు ,నారా యణ స్వామి,శ్రీనివాసరెడ్డి, లింగమయ్య, రాజేష్, చంద్రశేఖర్,సోము తోపుదుర్తి, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## జైనమత గురువు పాదయాత్ర

-భారీ బందోబస్తు నడుమ సాగిన యాత్ర



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోని రాంపురం నుండి హీరేహాళ్ మండలం మీదుగా జైనమత గురువు శ్రీ ఆచార్య విమల్ సాగర్ జి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రం మీదుగా పాదయాత్రగా బళ్లారి వైపుగా అత్యంత భద్రత నడుమ ఆయన పాదయాత్ర కొనసాగించారు. కర్ణాటకలోనే బళ్లారిలో పూర్వపు జైనమత ఆలయంలో నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శత జయంతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనకు మండల ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రత నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పోలీసులు పరమేష్, బొమ్మలింగ, మల్లికార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్తుతి, పరనింద వీడండి

-నియోజకవర్గ అభివృద్ధిని చూపండి

-హితవు పలికిన బీసీవై పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను బీసీవై నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సాయంత్రం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 50 వారాల సెల్ఫీలో భాగంగా ఫోటోలు తీసి తనను గెలిపిస్తే పనులు చేసి చూపిస్తానని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత మూడు రోజులుగా ఏరియా ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ సంఫరా లేక టార్చ్ లైట్ల వెలుగులో వైద్య సేవలు అందిస్తున్న వీడియోలు సోషియల్ మీడియాలో వైరల్ అవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం వల్ల అలా జరిగాయి, ఇలా జరిగాయి అనే మాటలు కాకుండా రాయదుర్గం అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. గతంలో ఎవ్వరికీ ఇవ్వని మెజార్టీ తో రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించారని, అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకోవాలన్నారు. అలాగే హెచ్చెల్సీ ఆధునీకరణ పనులకు ఎంత నిధులు మంజూరు చేశారు?. బీటీపీకి జీడిపల్లి రిజర్వాయర్ నుండి ఎప్పుడు నీళ్లు ఇస్తారు? నేమకల్లు (ఉంతకల్లు) బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో? శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఆదేశాల మేరకు నగరంలోని 13వ డివిజన్లో రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామి, కాశి సీనియర్ నాయకులు బుల్లె రామకృష్ణ బండి లక్ష్మణ్ శివ సచివాలయ అడ్మిన్ రఘు తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ.. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ముందస్తుగానే అంటే మే 31వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించడం అభినందనీయమన్నారు.

## కుప్పు స్వామి శెట్టి ఆర్‌కు పద్మభూషణ అవార్డు

-హర్షం వ్యక్తం చేసిన ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో గల నల్లి సిల్క్ హౌస్ ప్రముఖ వ్యాపారి కుప్పు స్వామి శెట్టి యార్ ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజ రవి, కార్యదర్శి నీలూరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు హేమంత్ కుమార్, నవీన్ లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గిర్రాజు రవి మాట్లాడుతూ 85 సంవత్సరాల వయసు గల కుప్పు స్వామి శెట్టి యార్ తనదైన శైలిలో బట్టల వ్యాపారం చేసుకుంటూ మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. మంచి సౌమ్యుడు, ఓపిక గలవారు, ఉండే వీరికి కేంద్రం గుర్తించి పద్మభూషణ అవార్డు ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా చెన్నైలో నల్లి సిల్క్స్ ను 1928 నుండి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. తదుపరి వారికి సంఘం తరఫున హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ మొదటి వారంలో చెన్నైలో నిర్వహించబడే సన్మాన సభకు సంఘం తరఫున వెళుతున్నామని, అక్కడ కుప్పు స్వామి శెట్టి యార్ ను ధర్మవరం తరపున ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోటా స్కూలు వద్ద గల స్థూపం నందు సిఐటియు జెండా ఆవిష్కరణను సిఐటియు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జేవి రమణ, కో కన్వీనర్స్ టి అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ మాట్లాడుతూ మన దేశంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం, కార్మిక హక్కులు కాపాడడం కోసం కనీస వేతన చట్టం అమలు కోసం 1970 మే 30 తారీఖున పశ్చిమ బెంగాల్లో జాతీయ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడినదని అప్పటినుంచి ఇప్పటివరకు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియు సంఘం అని తెలిపారు. ప్రతి కార్మికుడి హక్కుల కోసం పోరాడుతున్న మొనగాడు సంఘం సిఐటియు అని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా 44కార్మిక చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్ లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఇటువంటి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు కాకుండా సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు ఎస్ హైదర్ వలీ, ఏ మారుతి, డి చంద్రకళ, పోతక్క, బాబు, చెన్నకేశవులు, ఓలప్ప, రమణమ్మ, బొగ్గు నాగరాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న ఎస్సై

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆరోనపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం అవగాహన కార్యక్రమం స్థానిక ఆడిటింగ్ కమ్యూనిటీ భవనం నందు స్థానిక ఎస్సై ఇషాక్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ సమానంగా హక్కులు స్వేచ్ఛ తో ఉండాలని, ప్రతి ఒక్కరూ వివక్ష లేకుండా గౌరవంగా, సమానంగా ఉండాలని పౌర హక్కుల దినోత్సవం ప్రజల హక్కులకు సంబంధించి అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ నరసింహమూర్తి, రెవిన్యూ సిబ్బంది రజిత, ఏఎస్ఐ రామాంజనేయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని కోడిగెనహళ్లి పంచాయతీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మురళీధర బాబు పదవీ విరమణ సందర్భంగా శనివారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కొత్తగా నియమితులైన ప్రిన్సిపల్ మత్స్యరాజు, మురళీధర బాబు గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టి ఎంతో అంకితభావంతో విద్యార్థుల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది,కొన్ని వందల మంది విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసి,గర్వించదగ్గ ఫలితాలను సాధించి నిగర్వి,నిరాడంబరుడని ఓ ప్రకటన తెలిపారు. అలాగే పాఠశాల అభివృద్ధికి కృషి చేసి పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తానని తెలియజేశారు.